ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## భారీ వర్షాలతో మయన్మార్ అతలాకుతలం
### దాదాపు 226 మంది మృతి .. మరో 77 మంది గల్లంతు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): భారీ వర్షాలతో మయన్మార్ అతలాకుతలమైంది. ఈ క్రమంలోనే యాగీ తుపాను విరుచుకుపడటంతో వరదలు పోటెత్తాయి. పెద్దఎత్తున కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనల్లో దాదాపు 226 మంది మృతి చెందారు. మరో 77 మంది గల్లంతైనట్లు అధికారిక మీడియా వెల్లడించింది. లక్షలాది మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. దాదాపు 6.30 లక్షలమంది ప్రకృతి విపత్తుతో ప్రభావితమయ్యారని.. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఐరాస తెలిపింది. మయన్మార్‌లో ఇటీవలి సంవత్సరాల్లో అత్యంత దారుణమైన వరదలు ఇవేనని పేర్కొంది. ఇప్పటికే అంతర్యుద్ధంతో సతమతమవుతున్న మయన్మార్‌లో వరదల ధాటికి.. వేల ఎకరాల్లో పంట నాశనమైంది. రాజధాని నేపిడావ్ ప్రాంతం తీవ్రంగా ప్రభావితమైంది.

సంపుటి: 2 సంచిక: 160 పేజీలు: 4 వెల: రూ.3/- బుధవారం 18 ఆగస్ట్ 2024 ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# కన్నుల పండువగా గణేశ్ నిమజ్జనం

**గంగమ్మ ఒడిలో సేదతీరిన మహాగణపతి**
**భక్తుల కోలాహలంతో సందడిగా సాగరతీరం**
**భారీగా తరలివచ్చి నిమజ్జనాన్ని వీక్షించిన జనం**
**పోలీసుల ప్రత్యేక చర్యలతో సమయానికే నిమజ్జనోత్సవం**



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): కోలాటాలు..భజనలు..తీన్మార్ స్టెప్పులు.. భాజాభజంత్రీలు...గణపతి బొప్పా మోరియా అంటూ భక్తుల నినాదాల మధ్యగణేశ్ నిమజ్జనం సందడిగా సాగింది. హుస్సేన్ సాగర్ పరిసరాలు పులకించాయి. ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ క్రమంలో అనుకున్న సమయానికే ఖైరతాబాద్ మహా గణేశుడి విగ్రహ నిమజ్జనం అంగరంగా వైభవంగా జరిగింది. జయజయధ్వానాల మధ్య అంతిమ పూజలు అందుకున్న ఖైరతాబాద్ మహా గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం మంగళవారం ఒంటిగంటన్నరకు పూర్తయ్యింది. ట్యాంకుబండ్‌పై నాలుగో నెంబర్ క్రేన్ ద్వారా బడా గణపతిని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఖైరతాబాద్ మహా గణపతి కోసం హైదరాబాద్ నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలు గణపతి బప్పా మోరియా నినాదాలతో హోరెత్తాయి. మహాగణపతి నిమజ్జనాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఖైరతాబాద్ గణపతి నిమజ్జనం వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. బడా గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జనం పూర్తి చేశారు. మంగళవారం ఉదయం నుంచి ఖైరతాబాద్ గణేషుడి శోభాయాత్ర అట్టహాసంగా, కన్నుల పండుగలా జరిగింది. గత సంవత్సరం నుంచి ఖైరతాబాద్ నిమజ్జన కార్యక్రమం ముందుగానే జరుపుతున్నారు. ఖైరతాబాద్ బాద్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సప్తముఖ మహాగణపతి శోభాయాత్ర ప్రారంభమైంది. టెలిఫోన్ భవన్, సెక్రటేరియట్, ఎన్టీఆర్ మార్గ్ మీదుగా ట్యాంక్‌బండ్ చేరుకున్నాడు. అనంతరం వెల్డింగ్ పనులు పూర్తయిన తర్వాత.. మహాగణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. నాలుగో నంబర్ క్రేన్ వద్ద లంబోధరుడిని నిమజ్జనం చేశారు. మహాగణపతి నిమజ్జనాన్ని తిలకించేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో ట్యాంక్‌బండ్ జనసంద్రంగా మారిపోయింది. భాగ్యనగరమే కాదు దేశవ్యాప్తంగా ఖైరతాబాద్ గణేషుడికి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. ఉత్సవాలను ప్రారంభించి 70 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఈసారి రికార్డు స్థాయిలో 70 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. శిల్పి చిన్నస్వామి రాజేందర్ ఆధ్వర్యంలో లంబోధరుడుని రూపొందించారు. 200 మంది కార్మికులు ఒకటిన్నర రోజులు శ్రమించి గణేషుడిని అలంకరించారు. 11రోజులపాటు మహాగణపతిని లక్షలాది మంది భక్తులు, సందర్శకులు దర్శించుకున్నారు. ఈసారి రూ.కోటి 10 లక్షల ఆదాయం సమకూరిందని నిర్వాహకులు వెల్లడించారు. హుండీ ద్వారా రూ.70 లక్షలు రాగా, ప్రకటనలు, హోర్డింగుల ద్వారా మరో రూ.40 లక్షలు సమకూరాయి. గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలిచారు. పబ్లిక్ గాడన్స్‌లో జరిగిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అటు నుంచి నేరుగా ట్యాంక్‌బండ్ ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకున్నారు. మహాగణపతి నిమజ్జనం జరిగే క్రేన్ నంబర్ 4 వద్ద పరిశీలన జరిపారు.






## ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

**చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి**
**తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ**
**తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కేటీఆర్**



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బాధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి.. 420 అడ్డగోలు హామీలు అమలు చేయండి. చేతనైతే రైతుబంధు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు.

## నియంత పాలనలో మగ్గిన తెలంగాణ



**పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం**
**మాది ఫామ్‌హౌజ్ పాలన కాదు**
**ప్రజాపాలనోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి**
**అమరుల స్థూపం వద్ద నివాళి..**
**పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ**

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్

..మిగతా 2లో

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదిని నియమితులయ్యారు. ప్రస్తుత కమిషనర్ పార్థసారథి పదవీకాలం ఈ నెల ఎనిమిదో తేదీతో ముగియడంతో ఆయన స్థానంలో రాణి కుముదిని నియమిస్తూ గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్లపాటు రాణి కుముదిని ఎస్ఈసీగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 1988 బ్యాచ్‌కు చెందిన కుమిదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు చేపట్టారు. 2023 ఎన్నికలకు ముందు పదవీ విరమణ చేశారు. అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఆమెని తిరిగి అదే హోదాలో కొనసాగించింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నూతన ఎస్ఈసీ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.



## ఢిల్లీ తదుపరి సీఎంగా అతిశి

**ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్**

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18 (ప్రభాత ఉదయం): దిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో.. ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించిన నేపథ్యంలో తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజ్రీవాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేపడతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజ్రీవాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజ్రీవాల్. ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది. ఇక, మంగళవారం సాయంత్రం కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం లెఫ్ట్ నెంట్ గవర్నర్ ను కలిసి తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేయనున్నారు. సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు ఎ. పి. జితేందర్ రెడ్డి







గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %ు% ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %ు% క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించి, ప్రజలకు ఇచ్చిన హామీలను నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం 48 గంటల్లోనే అమలు చేయడం ద్వారా చరిత్ర సృష్టించిందని అన్నారు. మహిళలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ఇప్పటి వరకు 87 కోట్ల 12 లక్షల మహిళలు ఉచిత ప్రయాణాలు చేసారని, దీనివల్ల 2,958 కోట్ల రూపాయలు ఆదా అయినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 1.10 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని ఉపయోగించుకుని, 35 కోట్ల 55 లక్షల రూపాయలు లబ్ది పొందినట్లు తెలిపారు. ఆసుపత్రుల వైద్య సౌకర్యాలపై దృష్టిపెట్టిన ప్రభుత్వం, ప్రజా ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచిందని, ఇందులో కొత్తగా 163 చికిత్సలను చేర్చినట్లు పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 4,480 మంది పేదలు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. మహిళల సౌలభ్యాన్ని క్రమంగా పెంపొందించేందుకు "మహాలక్ష్మీ పథకం" కింద వంట గ్యాస్‌ను 500 రూపాయలకు అందిస్తున్నామని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 42 లక్షల 90 వేల మంది లబ్ధి పొందుతున్నారని, జోగులాంబ గద్వాల జిల్లాలో 90,048 మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. విద్యుత్ ఖర్చును తగ్గించేందుకు ప్రభుత్వం "గృహజ్యోతి పథకం" కింద 200 యూనిట్లకు మించకుండా వాడే విద్యుత్‌కి ఉచితంగా అందిస్తోందని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 48 లక్షల 62 వేల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని వివరించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 2.92 లక్షల కుటుంబాలకు ఈ పథకం ద్వారా 7.76 కోట్ల రూపాయల సబ్సిడీ అందించినట్లు అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు సొంత ఇల్లు కల నెరవేర్చడంలో ప్రభుత్వం ముందంజ వేసిందని, రాష్ట్రవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 4.50 లక్షల ఇళ్ళ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు కూడా ప్రభుత్వం విశేష సహాయాన్ని అందిస్తోందని అన్నారు.రుణమాఫీ కింద 2 లక్షల రూపాయల వరకూ రుణాలను మాఫీ చేసి, 22.22 లక్షల మంది రైతులకు 17,869 కోట్ల రూపాయలు జమ చేసినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 45,202 మంది రైతుల ఖాతాలలో రుణమాఫీ కింద 392కోట్ల 79లక్షల రూపాయలు జమచేశామన్నారు.రైతులకు పంటల బీమా పథకం అందించేందుకు ప్రభుత్వం "ఫసల్ బీమా యోజన"లో చేరాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం "తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ మరియు విద్యావ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం "తెలంగాణ విద్యా కమిషన్"ను ఏర్పాటు చేసిందని అన్నారు. అంగన్వాడిలకు ప్రీ ప్రైమరీ స్కూళ్ళుగా మార్చడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణం లాంటి పథకాలపై పనిచేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ అన్ని కార్యక్రమాలు తెలంగాణ ప్రజల కోసం విస్తృత ప్రయోజనాలను అందిస్తున్నాయని, ప్రజలు దీనివల్ల లబ్ధి పొందడం వలన రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమెంటో లు అందజేశారు. అంతకు ముందు స్థానిక రాజీవ్ మార్గ్ నందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు నర్సింగరావు, శ్రీనివాసరావు, ఆర్.డి.ఓ. రామ్ చందర్,ఏ. ఓ. వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్‌లో పి ఈ టి ఉద్యోగం సాధించిన మూలమల్ల రాంరెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ వ్యాయామ టీచర్ మూలమల్ల జగన్మోహన్ రెడ్డి కుమారుడు మూలమల్ల రామ్ రెడ్డి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ పిఈటి ఉద్యోగం సాధించారు. ఉద్యోగం సాధించిన రామ్ రెడ్డికి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.



పిఈటి ఉద్యోగం సాధించిన రామ్ రెడ్డి



## కొత్తకోట ఆరో వార్డులో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణంలో 6 వ వార్డ్ లో నెలకొల్పిన విగ్నేశ్వరుడి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఈ మండపం వద్ద నెలకొల్పిన విగ్నేశ్వరుడికి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు పొగాకు విశ్వేశ్వర్, డాక్టర్ పి జె బాబు, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పదేండ్లలో తెలంగాణ తల్లి ఎందుకు గుర్తు రాలే?

### చచ్చిన తర్వాత తల్లి గుర్తొచ్చిందా?

కొత్త కోట, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) తెలంగాణలోని అమరవీరుల శవాల పైన వచ్చిన తెలంగాణను పదేండ్ల పదవులు పంచుకొని, రాష్ట్రాన్ని దోచుకతిని వేల కోట్లు కూడా బెట్టుకొని భోగాలుఅనుభవించిన్నప్పుడు తెలంగాణ తల్లి ఎందుకు గుర్తుకు రాలేదు అని బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీకి సాంగ్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు . మంగళవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి లత కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ చేయడం వలన దానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ నిరసనలకు పిలుపునివ్వడం సరైనది కాదని వారి వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశం కోసం తల్లిని పోగొట్టుకున్న రాజీవ్ గాంధీ, తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ, దేశంలోని యువతకు దశా దిశా చూపి దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిన వ్యక్తి భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్ గాంధీ కావున ఆయన విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. దేశానికి సేవ చేసి అమరులైన మాజీ ప్రధానమంత్రి విగ్రహావిష్కరణ చేయడం గురించి రాజకీయాలు చేయడం బీ ఆర్ ఎస్ నాయకులకు తగదు అని తెలియజేస్తున్నాను. పదేండ్ల పరిపాలన చేసి తెలంగాణ తల్లిని మర్చిన బి ఆర్ ఎస్ ద్రోహులు ఇప్పుడు తెలంగాణ తల్లి గురించి తల్లి చనిపోయిన తర్వాత చిన్నమ్మకు బంగారు గాజులు వేపిస్తా అన్నట్లు ఉంది వారి వ్యవహారం అని తెలియజేస్తున్నాను ఎవడొచ్చిన రాక పోయినా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వమే విగ్రహ ఆవిష్కరణ చేస్తుందన్నారు. రాష్ట్రంలో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పి గద్దె దింపి దెబ్బతీసిన ఇంకా బుద్ధి రాలే సిగ్గు రాలే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పెట్టుకున్నోళ్లె వరూ రాజకీయాలలో బతికి బట్ట కట్టలేరన్న విషయం బీఆర్ఎస్ నాయకులు గుర్తించుకోవాలన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సెప్టెంబర్ 17 ను గుర్తించలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ కంచెను తొలగించి ప్రజాపాలనకు శ్రీకారం చుట్టారనన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నారాయణ, కిసాన్ సెల్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి,బాల్ రెడ్డి, శేషమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న అధికారులు

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

కొత్తకోట, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కొత్తకోటలో మంగళవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కొత్తకోటలో వివిధ శాఖల కార్యాలయాలలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... నిజాం నవాబుకు, ఖాసీం రాజ్వీకి, రజాకార్ల చేతులలో భూ సంస్కరణలు, దోపిడికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం తో అణచివేతలపై బలైన తెలంగాణ పోరాట యోధులు ఆయుధాలు చేతబట్టి రజాకార్లకు నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి వారు జరిపినందున నవాబు తోక ముడిచి 1948, సెప్టెంబర్ 17న నిజాం నవాబ్ తన సంస్థానం బేసరెత్తుగా వీలినం చేసినందున నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.



## వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను ప్రభుత్వమే కొనసాగించాలి

కొత్తకోట, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) బిల్డింగ్ వర్కర్స్ కు సంబంధించిన వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను ప్రభుత్వమే కొనసాగించాలని భవన నిర్మాణా తాపీ కార్మిక సంఘం కొత్తకోట మండల అధ్యక్షులు కే వెంకటయ్య కోరారు. మంగళవారం నాడు అమడబాకుల గ్రామంలో బిల్లింగ్ వర్కర్స్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కు ఇవ్వద్దని ఆయన డిమాండ్ చేశారు .టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డును ఇవ్వాలని తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన పేర్కొన్నారు ఈనెల 18వ తేదీన చేపట్టిన కలెక్టర్ కార్యాలయము దగ్గర ధర్నాలో పెద్ద సంఖ్యలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం కార్మికుల సమస్యను పరిష్కరించకపోతే ఈనెల 23న చలో హైదరాబాద్ లేబర్ ఆఫీస్ దగ్గర పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో భావన నిర్మాణ తాపీ కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు రవికుమార్ కార్యదర్శి బాలరాజు సహాయ కార్యదర్శి కే సైదులు కే శ్రీను ఎం సైదు, టీ నాగరాజు రామస్వామి ఎస్ బజార్ పి విష్ణు లచ్చన్న మన్యం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన రాచాల యుగంధర్ గౌడ్

కొత్తకోట, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) ప్రభుత్వం పేదలకు సంపూర్ణ వైద్యం అందించాలని లక్ష్యంతో ముందుకు వెళుతుందని కాంగ్రెస్ నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. మంగళవారం హైదరాబాదులో సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన 3 లక్షల రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ లబ్ధిదారుడు మేడిశెట్టి రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో మంజూరైన కూడా చెక్కును అప్పటి బిఆర్ఎస్ నాయకులు తీసుకొని లబ్ధిదారునికి ఇవ్వకుండా చించివేశారని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించి వారి కుటుంబానికి న్యాయం చేశామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడు మేడిశెట్టి రాజు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో మజురైన చెక్కును అప్పటి ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర రెడ్డి,అప్పటి కొత్తకోట ఎంపిపి భర్త గుంత మల్లేష్ తదితర నాయకులు కలిసి కుట్ర పన్ని నాకు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విషయాన్ని రాచాల యుగందర్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన ఉన్నతాధికారులను కలిసి వారితో వివరించి 3 లక్షల రూపాయల చెక్కును ఇప్పించారని, ఈ సందర్భంగా ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజన్న యాదవ్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం)గ్రామ పంచాయతీల్లో విధులు సరిగా నిర్వర్తించడం లేదని, బీఎల్ఓ శిక్షణ తరగతులకు గైర్హాజవడం, ఇతర అంశాల్లోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే కారణంతో మంగళవారం పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ సస్పెండ్ చేశారు. అయిజ మండలం పులికల్ పంచాయతీ కార్యదర్శిగా కిరణ్ కుమార్ రెడ్డి పని చేస్తున్నారు. జిల్లాలో అకాల వర్షాల కారణంగా అధికారులను అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ఆదేశాలను బేఖతార్ చేస్తూ విధులకు గైర్హాజరయ్యారని, అకాల వర్షాలకు పాతబడిన ఇండ్లలో నివసిస్తున్న వారిని అక్కడ నుంచి ఖాళీ చేయించి పునారావాసం కల్పించాలని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖతార్ చేసి నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. గత నెలలో ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ నిర్వహించిన సమీక్ష సమావేశానికి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఎంపీడిఓ, అయిజ తహసీల్దార్ పూర్తి విచారణ చేసి జిల్లా కలెక్టర్ కు నివేధిక సమర్పించారు. పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యమే కారణమని పేర్కొంటూ వెంటనే సస్పెండ్ చేశారు. రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు ను పులికల్ అదనపు కార్యదర్శిగా(ఎఫ్ఏ సి) నియమించారు.

# కాటేదాన్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





రాజేంద్రనగర్,సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) విరాట్ విశ్వకర్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.మంగళవారం విరాట్ విశ్వ కర్మ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని శాంతినగర్ లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రజలకు శ్రీ విరాట్ విశ్వ కర్మ జయంతి శుభాకంక్షలు తెలియజేశారు.స్వామి వారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ భగవా న్‌లు ప్రపంచ నిర్మాణానికి ఎంతో కృషి చేశాడన్నారు.గ్రామంలో ఉన్న సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ..విశ్వకర్మలకు అన్ని రంగాల్లో అబివృద్ధి చెందేలా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు దేవాలయ వ్యవస్థాపకులు పులిగిల్ల శ్రీనివాసచారి, ఆలయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మ శ్రీ కశోజు మాధవ చారి,యజ్ఞ కమిటీ అధ్యక్షులు సిహెచ్ జగన్ మోహన్ చారి,ప్రధాన కార్యదర్శి వైనోజు మహేష్ చారి,కార్య నిర్వాహక అధ్యక్షులు సిహెచ్.దిలీప్ చారి, కోశాధికారి వడ్ల ఆంజనేయులు,డివిజన్ మైనార్టీ మోర్చ ఉపాధ్యక్షులు మొహమ్మద్ షకీల్,పాండు యాదవ్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 3.75 లక్షలు పలికిన అత్తాపూర్ మణికంఠ భక్త సమాజం లడ్డు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ మణికంఠ భక్త సమాజం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి నిమజ్జనం మంగళవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ మండపం వద్ద విగ్నేశ్వరుడు లడ్డు మూడు లక్షల 75 వేలకు అత్తాపూర్ చెందిన మిద్దెల హర్షిత్ రెడ్డి, ఆవరం శివా రెడ్డి వేలం పాటలో కైవసం చేసుకున్నారు




శివరాంపల్లి నేతాజీ యువజన సంఘం లడ్డును వేలంపాటలో దైవసం చేసుకున్న దయాసాగర్ రెడ్డి

## 4 లక్షల 5 వేలు పలికిన శివరాంపల్లి పతాజీ యువజన సంఘం లడ్డు

### వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్న నారన్ దయాసాగర్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడు మంగళవారం గంగమ్మ ఒడిలోకి చేరాడు. యువజన సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పున గణనాథుడి లడ్డు వేలంపాట వేశారు. ఈ వేలం పాటలో స్థానిక నాయకుడు నారణ్ దయాసాగర్ రెడ్డి నాలుగు లక్షల 50 వేల రూపాయలకు కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా దయాసాగర్ రెడ్డిని యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.



## నిమర్జనానికి గంగమ్మ ఒడికి చేరిన బాకారం శివాలయ టెంపుల్ మహిమగల గణపయ్య లడ్డు

### బాకారం శివాలయ టెంపుల్ లడ్డు 601000 ఆరు లక్షల వెయ్యికి కైవసం చేసుకున్న కొంతం నాగేశ్వర్ రెడ్డి

మొయినాబాద్ సెప్టెంబర్ 17 (ప్రభాత ఉదయం) మండల పరిధిలోని బాకారం గ్రామంలో శివాలయ టెంపుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డు వేలం పాటలో కొంతం నాగేశ్వర్ రెడ్డి గణనాథుడి లడ్డూని వేలంపాటలో 601000 ఆరు లక్షల వెయ్యికి కైవసం చేసుకున్న కొంతం నాగేశ్వర్ రెడ్డి అనంతరం గ్రామంలో ఊరేగింపుగా డప్పులు డీజేలతో వాయిస్తూ, గణేష్ మహారాజ్ కి జై అంటూ నిమజ్జనానికి వినాయకుడి వద్ద ,ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజలు అందుకున్న గణనాథుడి వేలంపాటలో లడ్డును కైవసం చేసుకున్న కొంతం నాగేశ్వర్ రెడ్డి ,601000 ఆరు లక్షల వెయ్యికి కైవసం చేసుకున్న కొంతం నాగేశ్వర్ రెడ్డికి చిరు సన్మానం చేయడం జరిగింది ఈ దేవాలయం వద్ద ప్రతిష్టించిన గణనాథుడికి ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వహించి సోమవారం నిమజ్జనంలో వేలంపాటలో లడ్డును దక్కించుకున్న వారికిహొ శాలువలతో, సన్మానించి, లడ్డు అందించడం జరిగింది, అనంతరం ,పిల్లలు, పెద్దలు, యువకులు, ఆటపాటలతో ,నృత్యాలు చేస్తూ బాకారం గ్రామంలో గల్లి గల్లి తిరిగి గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చడం జరిగింది.

## కల్తీ కల్లు నివారించాలని ఎక్సైజ్ సీఐకి ఫిర్యాదు చేసిన గుడ్డెం దొడ్డి నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) ధరూర్ మండలం గుడ్డెందొడ్డి గ్రామంలో కల్తీకల్లును విక్రయిస్తున్నారని అలాగే పర్మిషన్ లేని దుకాణాలు కూడా నడుపుతున్నారని కల్తీకల్లు దుకాణాలను వెంటనే మూసివేసి,వారిపై తగిన చర్యలు తీసుకొని, ప్రజలను అనారోగ్యం పాలవకుండా కాపాడాలని కోరారు.లేనిచో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల నాయకులు వెంకటేశ్, రామాంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న ఏ కే ఆర్ బ్రదర్స్

## గగన్ పహాడ్‌లో రెండు లక్షలకు కైవసం చేసుకున్న ఏకేఆర్ బ్రదర్స్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ లో నెలకొల్పిన గణనాథుడు వద్ద ఏర్పాటుచేసిన లడ్డును మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఏ కె ఆర్ బ్రదర్స్ రెండు లక్షల రూపాయలకు కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న ఏకేఆర్ బ్రదర్స్ ప్రతినిధి రామకృష్ణ శిరస్సుపై లడ్డు ఉంచి సన్మానించారు.



## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

కేటిదొడ్డి ,సెప్టెంబర్17(ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కేటిదొడ్డి, ధరూర్ మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లోనూ,విద్యా సంస్థల్లో జాతీయ జెండాలు రెప రెపలాడాయి. మండల తహసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లో అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు,ప్రభుత్వ స్కూళ్లలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జాతీయజెండాను ఆవిష్కరించారు.



బుద్వేల్ జలమండలి కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగరవేస్తున్న జిఎం సాయి లక్ష్మి

## జలమండలి కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం బుద్వేల్ జలమండలి కార్యాలయంలో జిఎం సాయి లక్ష్మి, డీజీఎం కాజా జోహార్ అలీ, మేనేజర్లు శ్రావ్య రెడ్డి, సాజిద్ అలీలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వర్కు ఇన్స్పెక్టర్ జావీద్, అక్తర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



## అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన స్కూల్ బస్సు

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం)గద్వాల మండలం పరుమాల గ్రామ స్టేజ్ వద్ద విద్యార్థులతో వెళ్తున్న ఓ స్కూల్ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటన మంగళవారం ఉదయం గద్వాల అయిజ రహదారిపై ఉన్న పరుమాలస్టేజ్ వద్ద చోటు చేసుకుంది. వివరాలకు వెళ్లితే..గద్వాల పట్టణానికి చెందిన ప్రగతి విద్యానికేతన్ హై స్కూల్ బస్సులో విద్యార్థులను తీసుకొని మల్దకల్ నుంచి గద్వాలకు వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు స్కూల్ బస్సు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. బస్సులో ఉన్న విద్యార్థులు అందరు క్షేమంగా బయటపడటంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. స్కూల్ బస్సు ప్రమాదానికి గురికావడంతో విద్యార్థులు భయాందోళనలకు గురయ్యారు. బస్సు బ్రేక్ ఫెయిల్ అవడంతో నే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు ఫిట్నెస్ లేని బస్సుల్లో ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులను తరలిస్తున్నప్పటికీ.. రవాణా శాఖ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడం పట్ల పిల్లల తలిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### మాజీ జెడ్ పి ఛైర్ పర్సన్ సరిత తిరుపతియ్య


గద్వాల, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజల సుభిక్షంగా ఉండాలని గద్వాల జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ సరిత తిరుపతియ్య ఆకాంక్షించారు. మంగళవారం గద్వాల మండలం అనంతపురం గ్రామంలో స్థానిక ప్రజలు జమ్ములమ్మ అమ్మవారి ఉత్సవాలలో భాగంగా 41 రోజు పూజా కార్యక్రమంలో సరితా తిరుపతయ్య పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ... మన సంస్కృతి సాంప్రదాయాలు ఎంతో గొప్ప వని వాటిని ఆనవాయితీగా ఘనంగా నిర్వహించుకుంటూ భావితరాలకు తెలియజేసే విధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ ప్రజలు సమిష్టిగా సాగుతూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



అనంతపూర్ లో జరిగిన జమ్మలమ్మ పూజల్లో పాల్గొన్న మాజీ జడ్పీ ఛైర్మన్ సరిత

# బాలానగర్‌లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ మహోత్సవం

### పంచభూతాలు లేని సమయంలో విశ్వకర్మ ఉద్భవించాడు... విశ్వకర్మ భగవానుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలి... బాలనగర్ మండల విశ్వకర్మ కమిటీ సభ్యులు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (ప్రభాత ఉదయం) విశ్వకర్మ భగవానుని ఆశీర్వాదం ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని బాలానగర్ మండల శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి సభ్యులు అన్నారు. మంగళవారం బాలానగర్, రాజు కాలనీ రోడ్డు ఎదురుగా గల శిరిడి సాయిబాబా కాలనీలోని జ్ఞాన సాయి మందిరంలో నందోరు మోహన కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం ఉదయం నుండి బాలానగర్ మండల అధ్యక్షుడు, కమిటీ సభ్యులు కలిసి నాదస్వరము, పతాకావిష్కరణ, పుణ్యా వచనం, గణపతి పూజ, కలసపూజతో మొదలుకొని విశ్వకర్మ యజ్ఞము పూర్ణాహుతితో ముగిసింది. ఈ పూజ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని ఆ భగవంతుని కృపాకటాక్షాన్ని పొందారు. అనంతరం బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, అగ్ని, జలము, వాయువు, ఆకాశము, బ్రహ్మ, రుద్ర, సూర్యుడు, ఇంద్రుడు మీరెవరు లేని సమయంలో విశ్వకర్మ స్వయంభుగా ఉద్భవించాడని అన్నారు. ముక్కోటి దేవతలకుతండ్రి చతుర్భువనాధీశులకు పంచమూర్తులు మనమయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞలను కుమారులు ఉన్నారని అన్నారు. వారి నుండి సానగా సనాతన అంబునన ప్రత్నన సువర్ణన అని పంచభూతములు ఉద్భవించి ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం, ప్రణవ వేదములను సృష్టించి పంచ ఋషులు పారాయణం చేసి లోక శ్రేయస్సులై ఉద్భవించారని అన్నారు. ఈ యజ్ఞోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి అధ్యక్షులు కాశ రెడ్డప్ప చారి, జల్లిపల్లి శ్రీధర్ చారి, శామీర్పేట గోవిందా చారి, చింతోజు రవికాంత్ చారి, ధర్మవరం హేమ సుందర్ చారి, వడ్ల నగేష్ చారి, వడ్ల రమేష్ చారి, జాలిగామ భరత్ చారి, వడ్ల కాశీ నాథ్ చారి, కాశ సుధాకర్ చారి, చంద్ర చారి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## శంషాబాద్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

### విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

శంషాబాద్, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం) దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించే విశ్వకర్మ జయంతి వేడుకలను శంషాబాద్ లో సంబరంగా నిర్వహించారు . విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని శంషాబాద్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున జయంతి వేడుకలను నిర్వహించారు. శంషాబాద్ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు కొండోజు ప్రకాష్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకల సందర్భంగా హెూమము నిర్వహించారు. సంఘ సభ్యులు పలువురు కుటుంబ సభ్యులతో సహా హెూమ కార్యక్రమంలో పాల్గొన్నారు . విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల నందకిషోర్ గుప్తా. విష్ణు చారి కొండోజు పాండురంగ చారి. అమరేందర్ చారి. శ్రీనివాస్ చారి. టి ఎల్ శ్రీనివాస్ చారి. చంద్ర చారి. వేణు చారి. సుందర్ చారి. నరేందర్ చారి.బ్రహ్మాచారి. బుచ్చయ్య చారి. గోవర్ధన్చారి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యువకులు భక్తిశ్రద్ధలతో మెలగాలి

### ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి

శంషాబాద్, సెప్టెంబర్ 17(ప్రభాత ఉదయం ) శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామం లో బురుజు మైసమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని శంషాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు . వినాయక మండపాల వద్ద యువకులు ప్రతిరోజు క్రమశిక్షణ భక్తితో ప్రజలను చేయాలని సూచించారు. యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఐకమత్యంతో ఉండాలని సూచించారు. బురుజు మైసమ్మ యూత్ అసోసియేషన్ సభ్యులు శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలకచెర్ల శ్రీనివాస్ రెడ్డి , ఎలాగని ప్రభాకర్ గౌడ్ , గోసుల మల్లికార్జున్ మాజీ వార్డ్ సభ్యులు పాండురంగారెడ్డి ,శ్రీకాంత్ గౌడ్ ,రవికాంత్ రెడ్డి ,పోతుల బల్వంత్ రెడ్డి , ఎల్కచర్ల బల్వంత్ రెడ్డి, ఎల్కచర్ల అరుణ్ రెడ్డి ,మాజీ వార్డ్ సభ్యులు చంద్రశేఖర్,నవీన్,అశోక్ ,శ్రీకాంత్ , సురేష్ తదిరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు. కౌన్సిలర్ అజయ్. మున్సిపల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య తదితరులు.



తెలంగాణ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంషాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి. మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు. కౌన్సిలర్ అజయ్. మున్సిపల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య తదితరులు



## రాళ్లగూడ హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యుత్ లడ్డు ఐదు లక్షల 91,000

శంషాబాద్, సెప్టెంబర్ 17( ప్రభాత ఉదయం) శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాల్లగూడ హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డు వేలం పాటలో చిన్న మాదిరెడ్డి శివారెడ్డి 5 లక్షల 91,000 రూపాయలకు సొంతం చేసుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాళ్లగూడలోని ప్రధాన వీధిలో హనుమాన్ దేవాలయం వద్ద స్థానిక హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడిని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు. నవరాత్రి పూజల అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో స్థానిక నాయకుడు చిన్న మాదిరెడ్డి శివారెడ్డి లడ్డూను వరుసగా ఆరవ సారి సొంతం చేసుకున్నారు. చిన్న మాద్దిరెడ్డి శివా రెడ్డి వరుసగ 6వ సారి హనుమాన్ యుత్ లడ్డు ని వేలంపాటలో దక్కించుకోవడంతో గ్రామస్తులు అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో విష్ణు వర్ధన్ రెడ్డి , వెంకట్రాంరెడ్డి , ప్రశాంత్ రెడ్డి , గోవర్ధన్ రెడ్డి , శ్రీకాంత్ , యశ్వంత్ , లడ్డు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివారెడ్డిని శాలువాతో సన్మానించి లడ్డును అందజేశారు.





## ప్రగతి యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డు కుమ్మరి కృష్ణ కైవసం

శంషాబాద్, సెప్టెంబర్ 17( ప్రభాత ఉదయం) సుల్తాన్ పల్లి గ్రామంలోని ప్రగతి యూత్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూను లక్ష నలభై వేల రూపాయలకు కుమారి కృష్ణ వేలం పాటలో దక్కించుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 1,40,000 వెచ్చించి లడ్డును కైవసం చేసుకున్న కృష్ణను గ్రామస్తులు అందరూ అభినందించారు. వినాయకుడి ఆశీషులతో కుమ్మరి కృష్ణ పిల్ల పాపలతో కుటుంబా సమేతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకుడి సన్నిధిలో ప్రగతి యూత్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు.



## విఘ్నాలు తొలగాలని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాలలో నిర్వాహకులు ఏర్పాటుచేసిన వినాయక మండపాలను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి విఘ్నేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కృపాకటాక్షాలు, ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం మండప నిర్వాహకులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో దిల్కుష్ నగర్ మాజీ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ సంపత్ కుమార్, బాబ్బ్యా, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషెర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, అల్లాపురం శ్రీనివాస్ గౌడ్, ముఖ్తర్ అహ్మద్, పరమేష్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకుపోవాలని కలలు కన్న గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ

### దేశ ఐక్యత కోసం ప్రాణాల సైతం లెక్కచేయని నాయకుడు రాజీవ్ గాంధీ... తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 17 (ప్రభాత ఉదయం) మన దేశాన్ని 21వ శతాబ్ధంలోకి తీసుకుపోవాలని కలలు కన్న నాయకుడు, దేశ ఐక్యత కోసం ప్రాణాలు వదిలిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీఅని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ అన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ గొల్ల జాన్ మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలని వదిలేసాడని, రాజకీయాలకు దూరంగా ఉన్న సోనియాగాంధీని పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరితే రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో పార్టీ తుడుచుకుపెట్టుకుపోతుందని తెలిసినా.. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన గొప్ప త్యాగమూర్తి సోనియాగాంధీ అని తెలిపారు. తెలంగాణ నినాదాన్ని రాజకీయాల కోసం వాడుకున్న కొందరు నాయకులు ఇవ్వాల రాజీవ్ విగ్రహా ఏర్పాటు పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు. 17 స్థానాల్లో 9 చోట్ల డిపాజిట్లు కోల్పోయిన ఆ పార్టీ నాయకులు సిగ్గు విడిచి మాట్లాడుతున్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లాంటి త్యాగాల కుటుంబం గురించి మాట్లాడే నైతిక అర్హత పదేండ్లు తెలంగాణ ను దోచుకున్న దోపిడి కుటుంబానికి లేదని విమర్శించారు. 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, యువత ఓటుతో దేశ భవిత మారుతుందని నిస్వార్ధంగా ఆలోచించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. గ్రామ పంచాయితీలకు నేరుగా నిధులు వచ్చేలా చేసిన నాయకుడు విగ్రహాన్ని తొలగిస్తా అంటున్న కేటీఆర్ తన మానసిక పరిస్థితి గురించి డాక్టర్లకు చూపించుకోవాలని హితవు పలికారు. రాజీవ్ గాంధీ లాంటి విజనరీ లీడర్, త్యాగాల నాయకుడి గురించి ఇలాంటి అల్పులు మాట్లాడుతుంటే బాధ కలుగుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన కేటీఆర్ తక్షణం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలంతా ఇష్టపడే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటుకు పూనుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చూపిన మార్గంలో ముందుకు పోతామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులం, ఎమ్మెల్యేలం, ఎమ్మెల్సీలం అందరం కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తాంమని అన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.